# సంగ్రహణాత్మక మదింపు – III (2014 -15)

తరగతి : 4 –తెలుగు

విద్యార్థి పేరు : .......................................... సమయం: 2 .30 గంటలు
క్రమ సంఖ్య : .......................................... మార్కులు: 50

| విద్యా ప్రమాణాలు | వినడం మరియు మాట్లాడడం | చదవడం | రాయడం | సృజనాత్మకత | భాషాంశాలు | | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | పదజాలం | వ్యాకరణాంశాలు | |
| ప్రశ్నల సంఖ్య | | **10** | **8** | **2** | **5** | **5** | **30** |
| కేటాయించిన మార్కులు | 5 | 5 మౌఖిక 10 మా. | 15 మా.. | 5 మౌఖికం | 5 | 5 | 50 మార్కులు |
| పొందిన మార్కు లు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

## మౌఖిక పరీక్ష – నిర్వహణ – సూచనలు

- మౌఖిక పరీక్షకు 10 మార్కులు కేటాయించబడతాయి.
- వినడం, ఆలోచించి మాట్లాడడం, ప్రశంస సామర్థ్యాలను మౌఖిక పరీక్ష ద్వారా అంచనా వేయాలి. అలాగే ధరాళంగా చదవడం వ్యక్తపరచడాన్ని కూడా మౌఖికంగా అంచనా వేయాలి. దీనికి కూడా 5 మార్కులు కేటాయించాలి. మౌఖిక పరీక్షను రాత పరీక్షకు కొద్ది రోజుల ముందుగానే నిర్వహించుకొని పిల్లల ప్రగతిని నమోదు చేసుకోవాలి.
- రాత పరీక్ష – 40 మార్కులు

1. ధారాళంగా చదవడం – అర్థం చేసుకోవడం:

అ) కింది పేరాను చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి 5 మార్కులు

1947 సం.లో 'ఏషియన్ రిలేషన్స్' సభ ఢిల్లీలో జగిరింది. ఆసభకు సరోజినీ నాయుడు అధ్యక్షత వహించారు. ఆనాడు చేసిన ప్రసంగానికి ముగ్ధులై ఆసియా ప్రజలందరికీ నాయకురాలిగా ఆమెను ఎన్నుకున్నారు. మనదేశానికి స్వాతంత్ర్యం లభించిన తరువాత ఆమెను ఉత్తర ప్రదేశ్ గవర్నర్‌గా నియమించారు. మొట్టమొదటి మహిళా గవర్నర్ ఆమె. ఆమె అతి నిరాడంబర జీవితాన్ని గడిపి ఆదర్శ మహిళగా పేరు తెచ్చుకున్నారు. ఆమె పదవిలో ఉండగానే 1950 సం. మార్చి 2 వ తేదిన శాశ్వతంగా కన్నుమూశారు.

1. పై పేరా ఎవరిని గురించి తెలుపుతుంది?

2. ఏషియన్ రిలేషన్సు సభ ఏ సం.లో జరిగింది?

3.ఈ సభకు ఎవరు ఆధ్యక్షత వహించారు?

4. సరోజినీ నాయుడు ఏరాష్ట్రానికి గవర్నర్‌గా పనిచేశారు?

5. ఆమె ఎప్పుడు కన్ను మూశారు?

ఆ) "చక్రాల కుర్చీ" పాఠం ఆధారంగా కింది ఖాళీలను పూరించండి.

1. ఆమె కళ్ళు ------------- మెరిశాయి.

2. ఒక కిలో --------------- తీసుకు రావాలి

3.ఆదృశ్యం ఎంతో ---------- కనిపించింది.

4.నాపేరు ------------, నేను ----------- చెయ్యనా అన్నాడు.

5.మనమిద్దరమూ మిగతా ----------- వాళ్ళమే! అంది సునీత

2. రాయడం (స్వీయ రచన) : 5 మార్కులు

అ) కింది వ్యాసరూప ప్రశ్నలలో ఏదైన ఒక దానికి 5 లేక 6 వాక్యాలలో సమాధానం రాయండి.

1. రామికి బొమ్మ గుర్రాలంటే ఇష్టం కదా! బొమ్మల్లో మీకు ఇష్టమైన బొమ్మ ఏది? దానిని గురించి రాయండి

(లేదా)

2. " రైతు తెలివి" పాఠం ఆధారంగా రామయ్య గురించి 5 వాక్యాలు రాయండి

ఆ) కింది ప్రశ్నలలో ఏవైనా 5 పశ్నలకు 1లేదా 2 వాక్యాలలో సమాధానాలు రాయండి 10 మార్కులు

1. వాన కురిసేటప్పుడు మీకు ఎలా ఉంటుంది.?

2. వినాయకుని విగ్రహాలు మట్టితోనే ఎందుకు చేయాలి?

3.ఎలుక పిల్లికి ఏమి వడ్డించింది?

4.రామ చిలుక చెట్లను గురించి ఏమని చెప్పింది?

5.గోపికున్న దురలవాట్లు ఏవి?

6. చటోపటో తో వాళ్ళ అమ్మ ఏమని చెప్పింది?

## 3. సృజనాత్మక వ్యక్తీకరణ :

అ) కింది వానిలో ఏదేని ఒక ప్రశ్నకు సమాధానం రాయండి 5 మార్కులు

1. మీ పాఠశాల సమస్యల గురించి ప్రధానోపాద్యాయునికి ఉత్తరం రాయండి? (లేదా)

2.కింది గేయాన్ని పోడిగించండి.

జై జై గణేశా! జై కొడతా గణేశా!

వరములివ్వు బొజ్జ గణేశా!

ముద్దు ముద్దు గణేశా! ముచ్చటైన గణేశా!

------------------------

------------------------

------------------------

## 4. పదజాలం:

అ) కింది వాటికి తగిన సమాధానాలు రాయండి 5 మార్కులు

1. కష్ట సుఖాలు, లాభ నష్టాలు లాంటి జంట పదాలు రాయండి.

------------- -------------- -------------

2. అందరికీ మార్గం చూపేవాణ్ణి ----------- అంటారు.

3.కింది వాక్యంలో గీత గీసిన పదం యొక్క అర్ధంతో వాక్యాన్ని మరలా రాయండి.

పక్షులు <u>వినువీధిలో</u> ఎగురుతున్నాయి.

---------------------

4.కింది వాక్యంలో గీత గీసిన పదాన్ని ఉపయోగించి మరొక వాక్యం రాయండి

సక్రూ గుహలోని చిత్రాలను <u>ఆశ్చర్యంగా,</u> ఆనందంగా చూసేవాడు.

జ. --------------------------

5.విధ్యుత్ సహాయంతో పని చేసే సాధనాలు పేర్లు రాయండి

-------- ---------- ------------- ---------

## 5. భాషాంశాలు.

అ) కింది వాటికి తగిన సమాధానాలు రాయండి 5 మార్కులు

1. కింది వాక్యంలో నామవాచకాల కింద గీత గీయండి

రాము, రజని, రంగ జంతు ప్రదర్శనశాలకు వెళ్ళి, పులి, సింహం, జింకలను చూశారు.

2. కింది వాక్యాన్ని విశేషణం పదంతో పూరించండి

పాలు ----------- గా ఉంటాయి

3.కింది వాక్యములో క్రియాపదాన్ని గుర్తించి ⬭ చుట్టండి.

అనన్య చక్కగా పాట పాడింది.

4. కింది వాక్యానికి ప్రశ్నార్థక వాక్యం రాయండి

గురువుగారి దగ్గరకు రాజ భటులు వచ్చారు.

5. ''రాసి, చదివాడు'' ఈ పదాలను ఉపయోగించి సొంతవాక్యం రాయండి.